# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# దానియేలు మరియు కల మర్మము



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Jonathan Hay

దత్తత చేసుకున్న వారు: Mary-Anne S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు
టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

రాజైన నెబుకద్నెజరు ఒక కలను కని ఎంతో కలత చెందాడు. దేవుని శక్తిచేత దానియేలు ఆ కలను కల భావమును చెప్పగలిగాడు.





దానియేలు రాజుతో
"రాజా, తాము
చూచుచుండగా ఒక
గొప్ప ప్రతిమ మీకు
కనబడింది కదా!"
అని అన్నాడు.

దానియేలు ఆ కలను వివరించడం మొదలు పెట్టాడు.

ఆ ప్రతిమ యొక్క
శిరస్సు (తల)
బంగారముతో
చేయబడినది.



దాని
రొమ్ము మరియు
భుజములు వెండితో
చేయబడినవి.



దాని ఉదరము (కడుపు) మరియు తొడలు ఇత్తడితో చేయబడ్డాయి.



దాని పాదములలో కొంత భాగం ఇనుముతోను మరి కొంత భాగం మట్టితోను చేయబడింది.



ప్రతిమను గూర్చి వివరించిన తర్వాత మిగతా కల భావమును దానియేలు రాజుకు వివరించాడు.



"చేతి సహాయము లేకుండానే తీయబడిన ఒక రాయి మీకు కనబడింది" అని దానియేలు రాజుతో అన్నాడు.




"ఆ రాయి ఇనుము మట్టి
కలిసిన ఆ ప్రతిమపై పడి
తుత్తునియలుగా
విరుగగొట్టింది."

"ఆ రాయి ఆ ప్రతిమను దంచి చెత్తవలె చేయగా అది గాలికి కొట్టుకుపోయింది." ప్రతిమను విరుగగొట్టిన ఆ రాయి సర్వ భూతలమంత మహా పర్వతమయింది "అని దానియేలు రాజుకు వివరించాడు."



సరిగ్గా తాను కనిన కలను దానియేలు ఇంత ఖచ్చితముగా ఎలా చెప్పగలిగాడని రాజు ఆశ్చర్యపడ్డాడు. దేవుడు మాత్రమే దానియేలుకు కలను కల భావమును తెలిపాడు కాబట్టి దానియేలు రాజుకు వివరించగలిగాడు. అప్పుడు దానియేలు రాజుకు కల భావమును వివరించసాగాడు.




దానియేలు రాజుతో "రాజా, పరలోకమందున్న దేవుడు తమకు రాజ్యమును
అధికారమును బలమును ఘనతను అనుగ్రహించాడు" "మీరే ఆ బంగారు శిరస్సు" అని చెప్పాడు.

మరియు దానియేలు రాజుతో
మీ రాజ్యము త్వరలో
అంతరించిన
తరువాత
వెండి అనగా
మీకంటే
తక్కువైన
రెండవ
రాజ్యమొకటి
లేస్తుంది.



ఇత్తడి మూడవ రాజ్యమునకు గురుతుగా ఉన్నది. ఇనుము మరియు మట్టి అనగా అది నాలుగవ రాజ్యమును సూచిస్తున్నది అని అన్నాడు.



చివరగా దానియేలు రాజుతో "ఆ దినములలో
పరలోకమందున్న
దేవుడు ఒక రాజ్యమును
స్థాపించును,
దానికెన్నటికిని
నాశనము
కలుగదు"



అని అన్నాడు.

దేవుడు మాత్రమే కల భావమును వివరించగలిగే శక్తిని దానియేలుకు అనుగ్రహించాడని రాజు గ్రహించి గొప్పబహుమానములు ఇచ్చి దానియేలును ఘనపరచాడు.



మొదటి
మూడు
రాజ్యములు
గతించిపోయా
యి.



నాల్గవ
రాజ్యము
తరువాత
దేవుని రాజ్యము
వస్తుంది.


త్వరలో
మెస్సీయ
భూమిపై
తన
పరిపాలనను
ప్రారంభించబోతున్నాడు.

దానియేలు మరియు కల మర్మము

ఈ కథను మనము బైబిలులో

దానియేలు 2వ అధ్యాయము

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే
వెలుగుకలుగును” కీర్తనలు 119:130

# ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గ్నృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16